


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 356 పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం - 01 - జూన్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## ఏపీ మెగా డీఎస్సీ.. హాల్ టికెట్లు

# రిలీజ్ చేసిన మంత్రి లోకేష్..

- ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు మంత్రి నారాలోకేష్ విడుదల చేశారు.
- అభ్యర్థులు ఈసారి అధికారిక వెబ్‌సైట్‌తో పాటు వాట్సప్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం ఉంది.
- జూన్ 6 నుంచి 30 వరకు సీబీటీ విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు.
- 'మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల మా నిబద్ధత నెరవేరింది.
- రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లోని 16,347 టీచర్ పోస్టుల ప్రభుత్వం ఈ నియామకం ద్వారా భర్తీ చేయనుంది.




అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ ఏపీ మెగా డీఎస్సీ 2025 హాల్ టిక్కెట్లను నేడు మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. అభ్యర్థులుకు అధికారిక పోర్టల్ లేదా వాట్సాప్ ద్వారా కూడా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీతో లాగిన్ అయి వారి హాల్ టిక్కెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఏపీ డీఎస్సీ హాల్ టికెట్ విడుదల సందర్భంగా మంత్రి లోకేష్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 'మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల మా నిబద్ధత నెరవేరింది. డీఎస్సీలో అభ్యర్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి' అని ఆకాంక్షించారు.ఏపీ మెగా డీఎస్సీ హాల్ టికెట్లు రిలీజ్ అయ్యాయి. అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులోకి వచ్చాయి. అయితే, ఈసారి అధికారులు వాట్సప్ ద్వారా కూడా అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 95523 00009కు మెసేజ్ చేస్తే చాలు. హాల్ టికెట్లు పొందవచ్చని మిగతా..2లో

## హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ 2025

## ఫైనల్స్ అంగరంగ వైభవంగా ప్రారంభం



- హైటెక్స్ వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో బాలీవుడ్ తారల ప్రదర్శనలు
- విశ్వసుందరి కిరీటం కోసం 108 దేశాల అందగత్తెల మధ్య తీవ్ర పోటీ
- న్యాయనిర్ణేతలుగా సోనూసూద్, సుధారెడ్డి, 2014 మిస్ ఇంగ్లండ్ కెరీనా

హైదరాబాద్ : మిస్ వరల్డ్ 2025 పోటీల ఫైనల్స్ హైదరాబాద్ నగరంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నగరంలోని హైటెక్స్ వేదికగా జరుగుతున్న ఈ అందాల పోటీలు బాలీవుడ్ తారల ప్రత్యేక ప్రదర్శనలతో మరింత శోభను సంతరించుకున్నాయి. ఈ ప్రతిష్టాత్మక కిరీటం కోసం ప్రపంచవ్యాప్తంగా 108 దేశాలకు చెందిన సౌందర్యరాశులు పోటీ పడుతున్న విషయం తెలిసిందే. ఈ పోటీల్లో భాగంగా ఇప్పటికే పలు దశల్లో తమ ప్రతిభను చాటుకున్న అందగత్తెల నుంచి మిగతా..2లో

## దేశభద్రతకు కవచంగా నారీశక్తి

# మరోసారి సెల్యూట్ చేస్తున్నా: ప్రధాని మోదీ

## ఆపరేషన్ సిందూర్ పరాక్రమానికి చిహ్నం





- నారీశక్తి దేశభద్రతకు కవచం- ప్రధాని మోదీ వ్యాఖ్యలు
- "దేశరక్షణలో మహిళల సామర్థ్యాన్ని ప్రపంచమంతా చూస్తోంది.
- సవాల్ ఎంత పెద్దదైనా భారత మహిళలు విజయం సాధిస్తారు.
- ఫైటర్ జెట్లు మొదలుకొని ఐఎన్ఎస్ విక్రాంత్ వరకు మహిళా అధికారులు సత్తా చాటుతున్నారు"

ఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పరాక్రమానికి చిహ్నంగా నిలిచినట్లు ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తుపాకీ గుళ్లకు ఫిరంగి గుళ్లతో బదులు ఇవ్వనున్నట్లు పాకిస్థాన్‌కు హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ దేశచరిత్రలోనే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన అతిపెద్ద, విజయవంతమైన ఆపరేషన్ అని అన్నారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ, సైన్యం మొదటిసారి మహిళల కోసం రక్షణ ద్వారాలు తెరిచిందని తెలిపారు. నారీశక్తి దేశభద్రతకు కవచంగా మారిందని ప్రశంసించారు. దేశరక్షణలో మహిళల సామర్థ్యాన్ని ఇప్పుడు ప్రపంచమంతా చూస్తోందన్నారు. ఇందుకోసం గత పదేళ్లలో తమప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని ప్రధాని మోదీ తెలిపారు. "దేశరక్షణలో మహిళల సామర్థ్యాన్ని ప్రపంచమంతా చూస్తోంది. ఇందుకోసం గత

## రేషన్ వద్దనుకుంటే డీబీటీ పద్ధతిలో డబ్బులు : సీఎం చంద్రబాబు

### "ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే పింఛను మొత్తాన్ని పెంచాం.

- అధిక పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్
- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా చెయ్యేరులో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- పింఛన్లు ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటింటికి వెళ్లి అందిస్తున్నామని
- పేదలకు మూడుపూటలా అన్నం పెట్టాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం.
- నాది దేగ కన్ను ఎవరూ నా నుంచి తప్పించుకోలేరు.




అమరావతి : పేదవాడికి సహాయం చేస్తే వచ్చే సంతోషం ఏ పనిలోనూ ఉండదని సీఎం చంద్రబాబు అన్నారు. పింఛన్లు ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటింటికి వెళ్లి అందిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి అందించేలా చర్యలు చేపట్టామన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా చెయ్యేరులో సీఎం పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడారు. "ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే పింఛను మొత్తాన్ని పెంచాం. పేదవాడి కోసం పింఛన్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్. ప్రజల ఆదాయం పెంచి అన్ని విధాలుగా ఆదుకుంటాం. అధిక పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మాది పేదల ప్రభుత్వం. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నాం. ఉచితంగా మూడు వంటగ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నాం. పేదలకు మూడుపూటలా అన్నం పెట్టాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. ప్రభుత్వ యంత్రాంగం పేదల గురించే ఆలోచించాలి. ప్రతి గ్రామానికీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక నేతలు వెళ్లాలి. పింఛను ఇచ్చే కార్యక్రమంలో భాగస్వాములైతే సమస్యలు తెలుస్తాయి. పేదల కోసం కష్టపడుతున్నాం. చేప ఇవ్వడమే కాదు పట్టిచ్చే విధానం నేర్పుతాం.

## పేదలకు నిత్యావసరాలు అందించడమే

# లక్ష్యం: పవన్ కల్యాణ్?

- వైఎస్సార్సీపీ ప్రభుత్వం రేషన్? దుకాణాలు మూసేసింది
- జూన్? ఒకటో తేదీ నుంచి రేషన్? షాప్?ల ద్వారా నిత్యావసరాలు
- నిత్యావసర సరకులు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం పవన్
- ఇంటింటికీ అందిస్తామని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు




అమరావతి: ప్రతీ పేద కుటుంబానికి జూన్ 1 నుంచి చౌకధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరకులు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీల్లో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రేషన్? సరుకులు అందక ఇబ్బందులు: పేదలకు రేషన్ సరకులు అందించే చౌకధరల దుకాణాలను గత ప్రభుత్వం మూసివేసిందని పవన్ అన్నారు. ఇంటింటికీ అందిస్తామని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేశారన్నారు. ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి రెండ్రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతో మంది పేదలు సరకులు అందక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక

## కేసీఆర్‌పై ఈగ వాలినా

# ఊరుకోం.

- వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళ్తుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్‌ది.
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బంజారాహిల్స్‌లో 'తెలంగాణ జాగృతి' కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు.
- అసలు అది కాళేశ్వరం కమిషనా.. కాంగ్రెస్ కమిషనా. కేసీఆర్ పిడికిలి బిగిస్తేనే తెలంగాణ వచ్చింది.
- తెలంగాణ ప్రతి ఉద్యమంలోనూ జాగృతి భాగమైంది.




హైదరాబాద్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బంజారాహిల్స్‌లో 'తెలంగాణ జాగృతి' కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ' తెలంగాణ జాగృతి ప్రారంభించి 18 ఏళ్లయ్యింది. తెలంగాణ ప్రతి ఉద్యమంలోనూ జాగృతి భాగమైంది. కేసీఆర్, ప్రొ.జయశంకర్ స్ఫూర్తితో జాగృతి ఏర్పాటైంది. ప్రొ.జయశంకర్ చెప్పిన తర్వాతే తెలంగాణ జాగృతి స్థాపించాం. ప్రొ.జయశంకర్ నాకు దిశానిర్దేశం చేశారు. ఇకపై కొత్త కార్యాలయం నుంచే జాగృతి కార్యకలాపాలు జరుగుతాయి' అని అన్నారు.


### రేవంత్ ఇప్పటికైనా జై తెలంగాణ అనండి

'ప్రస్తుత సీఎం కనీసం

## అత్యాధునిక గోశాలల ఏర్పాటుకు

# సీఎం రేవంత్ ఆదేశం

- రంగారెడ్డి జిల్లా ఎంకేపల్లి గోశాల డిజైన్లకు త్వరలో ఆమోదం
- గోశాలల ఏర్పాటుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- తొలి విడతలో వర్సిటీలు, ఆలయ భూముల్లో నిర్మాణాలు
- కనీసం 50 ఎకరాల్లో స్వేచ్ఛగా తిరిగేలా వసతులు
- నిర్వహణలో ధార్మిక సంస్థల భాగస్వామ్యంపై పరిశీలన




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక సదుపాయాలతో కూడిన గోశాలలను ఏర్పాటు చేసేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోవుల సంరక్షణ, నిర్వహణ మెరుగుపరిచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, గోశాలల ఏర్పాటుకు సంబంధించి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన గోశాలకు సంబంధించిన డిజైన్లను రాబోయే నాలుగైదు రోజుల్లోగా ఖరారు చేయాలని

## మంత్రి ఉత్తమ్ కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు




- కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అన్ని విషయాలు ప్రజలకు తెలుసునని మాజీమంత్రి హరీష్‌రావు వెల్లడించారు.
- కాళేశ్వరంతో ఉపయోగం లేదని అన్నోళ్లకి పండిన పంట తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు.
- కాలేశ్వరం జలాలతో చెరువులు మత్తళ్లు పారుతున్నాయని తెలిపారు.

సిద్దిపేట జిల్లా: కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు

## పేదలకు నిత్యావసరాలు
# అందించడమే లక్ష్యం: పవన్?కల్యాణ్?

రోజువారీ పనులు మానుకొని ఎదురు చూడాల్సి వచ్చేదని, చిరుద్యోగులు సెలవులు పెట్టుకోవాల్సి వచ్చేదని అన్నారు. ఇంటి వద్దకే సరుకులు: మిగిలిన రేషన్ బియ్యం, సరకులను అక్రమంగా తరలిస్తున్న విషయం సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపిందని తెలిపారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని విశాఖ, కాకినాడ పోర్టుల్లో పట్టుకుందన్నారు. వీటిని అరికట్టేందుకు రేషన్? దుకాణాల ద్వారా పేదలకు నిత్యావసరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరకులు అందించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.

# కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం.

జై తెలంగాణ కూడా అనరు. రేవంత్ ఇప్పటికైనా జై తెలంగాణ అని నినదించాలి. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు నివాళులర్పించాలి. నివాళులర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ తీసుకెళ్లిన వాళ్లు.. ప్రస్తుతం రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి.. రాజీవ్ యువవికాసం అని కాదు. వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళ్తుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్‌ది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదు. గోదావరి నీళ్లు శాశ్వతంగా దూరం కాబోతున్నాయి. ఏపీ ప్రయోజనాల కోసమే రేవంత్ పనిచేస్తున్నారు'

### కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం

'ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన కేసీఆర్‌కు నోటిసులిస్తారా. కేసీఆర్‌కు నోటీసులివ్వడమంటే తెలంగాణకు ఇచ్చినట్టే. తెలంగాణను కోటి ఎకరాల మాగాణం చేసినందుకు.. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారా. అసలు అది కాళేశ్వరం కమిషనా.. కాంగ్రెస్ కమిషనా. కేసీఆర్ పిడికిలి బిగిస్తేనే తెలంగాణ వచ్చింది. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ.. జూన్ 4న ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపడుతున్నాం. కేసీఆర్‌కు ఒక కన్ను బీఆర్ఎస్ అయితే.. మరో కన్ను తెలంగాణ జాగృతి. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. గోదావరి జలాల్లో వాటా కాపాడకపోతే.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుంది' అని అన్నారు.

## అత్యాధునిక గోశాలల ఏర్పాటుకు
# సీఎం రేవంత్ ఆదేశం

అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదిత కమిటీ, గోశాలల ఏర్పాటుకు సంబంధించిన అన్ని అంశాలపై లోతైన అధ్యయనం చేసి, నిర్దేశిత గడువులోగా సమగ్రమైన, పూర్తిస్థాయి ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తొలి విడతలో భాగంగా, పశుసంవర్ధక, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలు, అలాగే దేవాలయాలకు చెందిన అందుబాటులో ఉన్న భూముల్లో ఈ ఆధునిక గోశాలలను ఏర్పాటు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. నిర్మించబోయే గోశాలలు కేవలం గోవులను ఇరుకు ప్రదేశాల్లో బంధించినట్లుగా ఉండరాదని, అవి స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా, అన్ని రకాల అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకోసం, ప్రతి గోశాలను కనీసం 50 ఎకరాల విశాలమైన స్థలంలో ఏర్పాటు చేసేలా అనువైన భూములను గుర్తించాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా, ఈ గోశాలల సమర్థవంతమైన నిర్వహణ కోసం ధార్మిక సంస్థలు, సేవా సంఘాలను భాగస్వాములను చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## ఏపీ మెగా డీఎస్సీ.. హాల్ టికెట్లు
# రిలీజ్ చేసిన మంత్రి లోకేష్..

విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లోని 16,347 టీచర్ పోస్టుల ప్రభుత్వం ఈ నియామకం ద్వారా భర్తీ చేయనుంది. స్కూల్ అసిస్టెంట్ సెకండరీ గ్రేడ్ టీచర్ శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ టీచర్ , పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ,ప్రిన్సిపాల్స్ పోస్టులు భర్తీ చేసేందుకు జూన్ 6 నుంచి 30 వరకు సీబీటీ విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు. . మొత్తం 3,35,401 మంది ఈ పరీక్షకు దరఖాస్తు చేశారు.

### హాల్ టికెట్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి?

అధికారిక పోర్టల్ ను సందర్శించండి హోమ్‌పేజీలో "డౌన్‌లోడ్ హాల్ టికెట్" లింక్‌పై క్లిక్ చేయండి. రిజిస్ట్రేషన్ యూజర్ ఐడి, పాస్‌వర్డ్, పుట్టిన తేదీని నమోదు చేయండి. హాల్ టికెట్‌ను యాక్సెస్ చేయడానికి "సబ్మిట్" ఆప్షన్ పై క్లిక్ చేయండి. హాల్ టికెట్ ని డౌన్‌లోడ్ చేసి ప్రింట్ తీసుకోండి. పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లాల్సిన పత్రాలు 2025 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి ఈ క్రింది పత్రాలను తీసుకెళ్లాలి. అడ్మిట్ కార్డ్ (హాల్ టికెట్) హార్డ్ కాపీ ఇటీవల తీసుకున్న రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు పత్రం. ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ లలో ఏదొకటి. పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీను జూలై 8న విడుదల చేస్తారు. ఫలితాలు జులై 2025 చివరి వారంలో వెలువడే అవకాశం ఉంది.

## హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ 2025
# ఫైనల్స్ అంగరంగ వైభవంగా ప్రారంభం

16 మంది క్వార్టర్స్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. వీరి నుంచి చివరి రౌండ్‌లో నలుగురిని ఎంపిక చేయనున్నారు. అమెరికా-కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా-ఓషియానా ఖండాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఈ నలుగురు ఫైనలిస్టులుగా నిలుస్తారు. ఈ నలుగురికి అడిగే చివరి ప్రశ్న, దానికి వారు ఇచ్చే సమాధానం ఆధారంగా న్యాయనిర్ణేతలు మిస్ వరల్డ్ 2025 విజేతను ప్రకటించనున్నారు. ఈ ఫైనల్ పోటీలకు న్యాయనిర్ణేతల బృందంలో ప్రముఖ నటుడు సోనూ సూద్, వ్యాపారవేత్త సుధారెడ్డి, 2014 మిస్ ఇంగ్లండ్ కెరీనా ఉన్నారు. మిస్ వరల్డ్ సంస్థ ఛైర్మన్ జూలియా మోర్లీ ఈ న్యాయనిర్ణేతల ప్యానెల్‌కు హెడ్‌గా వ్యవహరిస్తున్నారు. కాగా, ఈ కార్యక్రమానికి సినీ పరిశ్రమ నుంచి ప్రముఖ నటుడు దగ్గుబాటి రానా, నటి నమ్రత హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## అసలు ఆ ప్రతిపాదన కేసీఆర్‌దే:
# సంచలన విషయం బయటపెట్టిన కవిత్



సాగు, తాగు నీటి అవసరాలకు నదుల అనుసంధానం మంచి ఫలితాలు ఇస్తుందనే భావన ప్రభుత్వాల్లో ఉన్నాయి. ఈ మేరకు కొన్ని ప్రభుత్వాలు ప్రయత్నం చేశాయి. మరికొన్ని ప్రభుత్వాలు ప్రాతిపాదనలు చేసి ఊరుకున్నాయి. అయితే ఆ పని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 2014-19 హయాంలో చేశారు. గోదావరి , కృష్ణా నది ని అనుసంధానం చేసి పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెకు నిర్మించారు. ఎలాంటి బడ్జెట్ పెంపుదల లేకుండానే సకాలంలో పూర్తి చేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్స్‌లోకి కూడా ఎక్కారు. ప్రస్తుతం ఇదే విధానంలో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ను నిర్మించేందుకు కృషి చేస్తున్నారు. ఇక సీఎం చంద్రబాబు బాటలోనే గతంలో పలువురు సీఎంలు అడుగులు వేశారు. ఆయా రాష్ట్రాల్లో నదులను అనుసంధానం చేసి మంచి ఫలితాలు రాబట్టారు. అటు ప్రధాని మోడీ ఈ ప్రయత్నం చేశారు. మధ్యప్రదేశ్( లోని ఖజురహోలో జాతీయ నదుల ను అనుసంధానం చేశారు. కెన్-బెట్వా నదుల అనుసంధానంతో మధ్యప్రదేశ్‌తో పాటు ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు నీళ్లిచ్చే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు.

### అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

అయితే ఈ నదుల అనుసంధానం పై ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. అసలు మొట్టమొదటి సారిగా ఈ ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చింది మాజీ సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షుడు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించిన ఆమె నదుల అనుసంధానంపై ఆసక్తికర వ్యా?్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నదుల అనుసంధానం విషయాన్ని ప్రధాని మోడీ కి వివరించారని తెలిపారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నదుల అనుసంధానాన్ని తుపాకులగూడెం నుంచి చేపట్టాలని ప్రతిపాదించారని పేర్కొన్నారు. కానీ ఆనాడు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకుండా ఇచ్చంపల్లి నుంచి చేపడతామని చెప్పిందని కవిత తెలిపారు. అయితే ప్రస్తుతం పోలవరం నుంచి 200 టీఎంసీల గోదావరి నీళ్లను తరలించే ప్రయత్నం జరుగుతోందన్నారు. తెలంగాణకు శాశ్వతంగా గోదావరి నీళ్లు దూరం కానున్నాయని కవిత పేర్కొన్నారు. దీంతో నదుల అను సంధానం ప్రతిపాదనలో కేసీఆర్ పాత్రపై ఆయన తనయ కవిత చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## దేశభద్రతకు కవచంగా నారీశక్తి
# - మరోసారి సెల్యూట్ చేస్తున్నా: ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

పాఠశాలల నుంచి యుద్ధభూమి వరకు దేశం తమ బిడ్డల ధైర్యసాహసాలపై పూర్తి నమ్మకంతో ఉంది. త్రివిధదళాల్లో మహిళలు కీలక బాధ్యతలు చేపడుతున్నారు. ఫైటర్ జెట్లు మొదలుకొని ఐఎన్ఎస్ విక్రాంత్ వరకు మహిళా అధికారులు సత్తా చాటుతున్నారు"

**- ప్రధాని మోదీ, ప్రధానమంత్రి**




"నౌకాదళానికి చెందిన ఇద్దరు మహిళలు 250 రోజుల సముద్ర యాత్రను పూర్తిచేశారు. సవాల్ ఎంత పెద్దదైనా భారత మహిళలు విజయం సాధిస్తారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కానీ సీమాంతర ఉగ్రవాదం కానీ నేడు భారత మహిళలు దేశభద్రతకు కవచంగా మారారు. దేవీ అహల్య పవిత్రభూమి నుంచి దేశంలోని నారీశక్తికి మరోసారి సెల్యూట్ చేస్తున్నాను" అని మోదీ తెలిపారు. భోపాల్‌లో నిర్వహించిన మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు.

# రేషన్ వద్దనుకుంటే డీబీటీ పద్ధతిలో డబ్బులు : సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

భర్త చనిపోతే ఆటోమేటిక్‌గా భార్యకు పింఛను ఇచ్చే వెసులుబాటును తీసుకొచ్చాం. మూడు నెలల వరకు పింఛను తీసుకునే వెసులుబాటు కల్పించాం. భర్త చనిపోతే భార్య అనాథగా మిగిలిపోకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని చంద్రబాబు వివరించారు.

### రేషన్ వద్దనుకుంటే డీబీటీ పద్ధతిలో డబ్బులు : సీఎం చంద్రబాబు



"హైదరాబాద్‌లో మతకలహాలను తుదిముట్టించాం. రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అంతం చేశాం. ప్రస్తుతం రాయలసీమలో ముఠాలు, ఫ్యాక్షనిజం లేదు. కొందరు స్వార్థపరులు విగ్రహాలతో రాజకీయాలు చేస్తున్నారు. స్వార్థపరులు చేసే పనులకు మనం ప్రతిస్పందించొద్దు. పేదల ఆదాయం పెరగాలి జీవనప్రమాణం పెరగాలి. 2029లోపు పేదరికం తగ్గింపునకు కృషి చేస్తాం. 2029 నుంచి ఆర్థిక అసమానతలు తగ్గింపునకు కృషి చేస్తాం. రేపటి నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేస్తాం. ఎప్పుడు వీలైతే అప్పుడు తెచ్చుకునేలా రేషన్ పంపిణీ ఉంటుంది. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ. గతంలో డోర్ డెలివరీ పేరిట రేషన్ సరఫరా చేశారు. రేషన్ ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ వాళ్లే తీసుకొని కాకినాడ పోర్టుకు తీసుకొచ్చేవారు. రేషన్ వద్దనుకుంటే డీబీటీ పద్ధతిలో డబ్బులు వేస్తాం. అందరికీ సామాజిక న్యాయం చేయడం నా బాధ్యత. జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాలకు న్యాయం చేస్తా. ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయాలని కొందరు కుయుక్తులు చేస్తున్నారు. పాస్టర్ సహజంగా మరణిస్తే దానిని రాజకీయం చేయాలని చూశారు. ఎవరైనా తప్పు చేస్తే చండశాసనుడిలా వెంటాడుతా. బాబాయ్‌ను చంపి నారాసుర రక్తచరిత్ర అని మాపై నెట్టారు. నాది డేగ కన్ను ఎవరూ నా నుంచి తప్పించుకోలేరు. ఎవరు తప్పు చేసినా టెక్నాలజీ ద్వారా కనిపెడతాం. తప్పు చేసిన వారు తప్పించుకోలేరు"

## మంత్రి ఉత్తమ్ కాళేశ్వరంపై
# తప్పుడు ప్రచారం చేస్తున్నారు

మొదటి పేజి తరువాయి



తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్‌కి జ్ఞానం ఉందో లేదో తెలియదని విమర్శించారు. కాళేశ్వరంతో ఒక ఎకరం పారలేదని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన రంగనాయక సాగర్ నుంచి ఇక్కడ పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం) సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయ అమ్మవారి వార్షికోత్సవంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్‌తో ఎలాంటి ఉపయోగం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని... మరి రాఘవాపూర్ చెరువులో నీళ్లు ఎక్కడివని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అన్ని విషయాలు ప్రజలకు తెలుసునని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌తో ఉపయోగం లేదని అన్నోళ్లకి ఈ ఏడాది పండిన పంట తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం జలాలతో చెరువులు మత్తళ్లు పారుతున్నాయని తెలిపారు. గతంలో అన్నదాతలు ఒకరిని చూసి మరొకరు మిత్తికి పైసలు తెచ్చి పంటలు సాగు చేసేవారని చెప్పుకొచ్చారు. రేవంత్ ప్రభుత్వ తప్పిదాలతో రైతులు ఏడాదంతా ఇబ్బంది పడుతున్నారని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

### కేసీఆర్ బతుకుదెరువు చూపించారు..

'మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుతో అనుసంధానం చేసుకున్నాం. కాలమైనా, కాకపోయినా కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండించుకుంటున్నాం. కొంతమంది మూరు?లు హైదరాబాద్‌లో కూర్చుని ఏం తెలియకుండా మాట్లాడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ బతుకుదెరువు చూపించారు. రేవంత్ ప్రభుత్వం బతుకుదెరువును ఆగం చేసింది. ఈ రోజు కేసీఆర్ లేని లోటు ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ రావాలని, మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు ఏమైనా ప్రయోజనం ఉందా అని హరీష్‌రావు ప్రశ్నించారు.

# గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం..



స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, న్యాయం, భద్రత, స్థిరమైన జీవనోపాధి కోసం ఆకాక్షించిన లక్షలాది మందికి 2014 జూన్ 2 నాటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భం ఒక చారిత్రక విజయం. 2000వ సంవత్సరం నుంచి కేసీఆర్ చేసిన అవిరళ కృషి ఫలితంగా స్వరాష్ట్రం ఏర్పడింది. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో గణనీయమైన మార్పులు జరిగాయి. దేశంలో అభివృద్ధి, పరిపాలనకు ఒక స్థిరమైన ఆదర్శంగా తెలంగాణ స్థిరపడిపోయింది. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశంలో కేటీఆర్ ఎంతో కృషి చేశారు. స్వాతంత్ర్యం, ఆత్మగౌరవ నినాదంతో ఉద్యమ జెండా ఎత్తిన కేసీఆర్ స్వరాష్ట్రాన్ని సాధించారు. విద్య, ఉపాధి, నీళ్లు తదితర అంశాల్లో ఆంధ్రా పాలకుల వివక్షకు కేసీఆర్ చరమగీతం పాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా గురుతర బాధ్యతను తన భుజాలపై వేసుకున్న కేసీఆర్.. ప్రజల సంక్షేమం, సాధికారత కోసం పాటుపడ్డారు. రైతులు, పేదలు, మహిళలు, దళితులు, గిరిజనులు, బడుగుబలహీనవర్గాల సమగ్రాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు. ప్రపంచస్థాయి మౌలిక వసతుల కల్పన, నిరంతర విద్యుత్తు, ఐటీ, అర్బన్ డెవలప్‌మెంట్ ద్వారా తెలంగాణను పునర్నిర్మించారు. సాంకేతిక, సృజనాత్మక విధానాలను అవలంబించిన కేటీఆర్ తన తండ్రి విజన్‌ను ముందుకు తీసుకెళ్లారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చింది. కేటీఆర్ విజన్ ద్వారా గ్లోబల్ దృక్పథంతో భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే సమగ్ర, సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ నిర్మితమైంది. వారిరువురి నాయకత్వ కలయిక దశాబ్ద కాలంలోనే తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపింది. కేసీఆర్ పాలనలో మన భాష, మన పండుగలు, తెలంగాణ తల్లికి గుర్తింపు దక్కింది. కుమ్రం భీం, చాకలి ఐలమ్మ, కాళోజీ లాంటి తెలంగాణ కవులు, రచయితలు, వీరులు గౌరవం పొందారు. కేసీఆర్ పాలనలో పదేండ్లపాటు రాష్ట్రంలో భారీగా మౌలిక సదుపాయాల కల్పన జరిగింది. 2014లో లోటు విద్యుత్తులో ఉన్న పరిస్థితి నుంచి 24 గంటల పాటు నాణ్యమైన, నిరంతర కరెంట్ సరఫరా చేసే స్థితికి రాష్ట్రం చేరుకున్నది. అంతేకాదు, రైతులకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేశారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు, ఫ్లైఓవర్లు, సిగ్నల్ ఫ్రీ కారిడార్లు, నిరంతర విద్యుత్తు తదితర సదుపాయాలు టెకీలు, డాక్టర్లు, ఇంజినీర్లు, ఎన్నారైలను ఆకర్షించాయి. కేటీఆర్ తరచుగా తెలుగు ఎన్నారైలతో మమేకమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించారు. కేటీఆర్ కృషి ఫలితంగా ఐటీ, పరిశ్రమల రంగాలు పరుగులు పెట్టాయి. 2014లో రూ.57 వేల కోట్లుగా ఉన్న తెలంగాణ ఐటీ ఎగుమతులు 2023 నాటికి రూ.2.41 లక్షల కోట్లకు చేరుకున్నాయి. సుమారు 7 లక్షలకు పైగా ఉద్యోగాల సృష్టి జరిగింది. కేటీఆర్ తీసుకొచ్చిన విధానాల మూలంగా అమెజాన్, గూగుల్, ఫేస్‌బుక్, మైక్రోసాఫ్ట్, యాపిల్, ఊబర్ లాంటి బహుళజాతి సంస్థలు హైదరాబాద్‌లో తమ అతిపెద్ద క్యాంపస్‌లను ఏర్పా టు చేశాయి. స్టార్టప్‌లు, యువ పారిశ్రామికవేత్తలు, మహిళా పారిశ్రామికవేత్తలకు సాంకేతిక మద్దతు అందించేందుకు టీ హబ్, వీ హబ్‌లను కేసీఆర్ సర్కారు ఏర్పాటు చేసింది. దళిత బంధు పథకం కింద ఒక్కో లబ్ధిదారుడికి రూ.10 లక్షల ఆర్థిక సాయం చేసి దళితులను ఆంత్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దారు. రాష్ట్ర ప్రజల సర్వతోముఖావృద్ధి కోసం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేశారు. మిషన్ భగీరథ పథకం కింద రాష్ట్రంలోని అన్ని ఇండ్లకు సురక్షిత మంచినీటి సరఫరా చేశారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 46 వేలకు పైగా చెరువులు పునరుద్ధరించారు. పల్లె, పట్టణ ప్రగతి పథకం కింద గ్రామాలు, పట్టణాలు సుందరంగా మారాయి. స్వయంపాలనలో భాగంగా తండాలు, ఆదివాసీ గూడేలను కేసీఆర్ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధి కోసం నెలనెలా (ఏటా రూ.5-25 లక్షల వరకు) నిధులు మంజూరు చేశారు. అనేక ప్రభుత్వ విద్యాసంస్థలు, మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలను కేసీఆర్ నెలకొల్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల పిల్లల కోసం వెయ్యికి పైగా గురుకులాలను ఏర్పాటు చేశారు. ఆధునిక పరిపాలనా పద్ధతులతోపాటు నిధులు, వినూత్న పథకాలు, స్వయంప్రతిపత్తి ద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం ఆలోచనకు కేటీఆర్ ఆచరణ రూపం ఇచ్చారు. గాంధీజీ గ్రామస్వరాజ్యానికి ప్రాతిపదికలైన స్వయం సమృద్ధి, స్వచ్ఛత, సాధికారతలతో తెలంగాణ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా మారింది. గతంలో కేటీఆర్ చెప్పినట్టుగా.. మన పల్లెలు ఆదర్శ పల్లెలుగా మారాయి, ఒకవేళ గాంధీజీ కనుక బతికుంటే, తెలంగాణ గ్రామీణాభివృద్ధిని చూసి సగర్వంగా అభినందించేవారు

# సంపాదకీయం

## ట్రంప్ గ్రహణంలో విద్యా అమెరికా

నాకు ప్రపంచ జ్ఞానం వచ్చినప్పటి నుంచీ అమెరికా పట్ల పరస్పర విరుద్ధ భావాలు ఉండేవి. అమెరికా సాహితీవేత్తలు కొంతమందిని (ఎర్నెస్ట్ హెమింగ్వే నాకు ప్రత్యేకంగా ఇష్టం) అభిమానించే వాణ్ణి. బాబ్ డిలాన్, మిస్సిస్సిపి జాన్ హర్ట్ సంగీతాన్ని గౌరవించేవాణ్ణి. ఇదలావుంచితే 1971 యుద్ధంలో రిచర్డ్ నిక్సన్, హెన్రీ కిస్సింజర్ భారత్, బంగ్లాదేశ్‌లకు వ్యతిరేకంగా పాకిస్థాన్‌ను ఎంతగా సమర్థించారో నాకు ఇప్పటికీ బాగా గుర్తు ఉన్నది. 1980లో ఉన్నత విద్యాభ్యాసానికి కలకత్తా వెళ్లాను. అప్పటికి అమెరికా విషయంలో నా పరస్పర విరుద్ధ మనోభావాలు పూర్తిగా విరోధపూరితమయ్యాయి. మార్క్సిస్టు మేధావులు అయిన నా ఉపాధ్యాయుల ప్రభావంలో నేను అమెరికాకు పూర్తిగా వ్యతిరేకినైపోయాను. అమెరికన్ల దుందుడుకుతనం, రోత కలిగించే వ్యాపార స్వభావం, లాటిన్ అమెరికా, ఆగ్నేయాసియాలో వారి సామ్రాజ్యవాద దుర్మార్గాలు నాకు ఏవగింపు కలిగించేవి. ఈ అసహ్యం నా వ్యక్తిగత చర్చల్లోనూ, బహిరంగ సంభాషణల్లోనూ తరచూ వ్యక్తమవుతుండేది. నాకుగా నేను అయితే అమెరికా వెళ్లి ఉండేవాణ్ణి కాను. అయితే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ పట్టభద్రురాలు అయిన నా భార్య సుజాతకు 1985లో యేల్ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ డిగ్రీ చేసేందుకు ఉపకార వేతనం లభించింది. ఆ విద్యావతి ఉన్నత విద్యాభ్యాసానికి అభ్యంతరం చెప్పలేనుకదా. అందునా యేల్ విశ్వవిద్యాలయ గ్రాఫిక్ డిజైన్ విభాగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా పేరు పొందింది. అదృష్టవశాత్తు చరిత్ర విదుషీమణి ఉమాదాస్ గుప్తా నాకు పరిచయమయ్యారు. ఆమె అప్పుడు భారత్‌లోని యునైటెడ్ స్టేట్స్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఉన్నత స్థాయి బాధ్యతల్లో ఉన్నారు. ఉమాజీ సలహా, సహకారంతో యేల్ స్కూల్ ఆఫ్ ఫారెస్ట్రీ అండ్ ఎన్విరాన్‌మెంట్‌లో విజిటింగ్ లెక్చరర్‌షిప్‌కు దరఖాస్తు చేశాను. ఆశ్చర్యకరంగా నా అభీష్టం నెరవేరింది. 2 జనవరి 1986న నేను యేల్‌కు చేరాను. దరిమిలా ఏడాదిన్నరపాటు నా విద్యార్థులకు బోధించడం ద్వారాను, వారి నుంచి నేర్చుకోవడం ద్వారాను నా మేధో నైశిత్యాన్ని పెంపొందించుకున్నాను, నా పరిశోధనాసక్తులను విస్తృతపరుచుకున్నాను. ఆనాడు నేను అమెరికా వెళ్లినందుకు నేను చాలా ఆనందపడుతున్నాను. అప్పటికే నేను పిహెచ్.డి పూర్తి చేసినందున నాకు సునిశ్చితమైన మేధో విశ్వాసాలు ఉండేవి. అమెరికాలో విద్యాభ్యాసానికి వచ్చిన యువ భారతీయ చరిత్రకారులు ఆనాటి విద్యాప్రపంచంలో ప్రచలితంగా ఉన్న సంప్రదాయాలను మాత్రమే అనుసరించడం నన్ను కించిత్ చకితుడిని చేసింది. పాలస్తీనియన్ మేధావి ఎడ్వర్డ్ సయీద్ '%ుాతీఱవఅ్‌ఱశ్రీఱంఎ%', వలసవాదానంతర, సాంస్కృతిక అధ్యయనాలు అమిత ఉత్సుకతను కలిగిస్తున్న కాలమది. వాటిపట్ల ఆసక్తి చూపేవారికి ఎనలేని ప్రోత్సాహమూ లభిస్తున్న రోజులవి. నాకు ఆసక్తి ఉన్న, శిక్షణ పొందిన చరిత్ర, సామాజిక మానవ శాస్త్రంలో అనుభావిక పరిశోధనకు ఆలంబన, మద్దతు కొరవడిన విద్యావాతావరణమది. విద్యాభ్యాసానికి, బోధనకు అమెరికాకు వచ్చిన నా తరం భారతీయులు చాలావరకు జీవితోన్నతిని సాధించేందుకునేందుకు వచ్చినవారే. నేను వారితో కలివిడిగా ఉండేవాణ్ణికాను. మా మేధో ఆసక్తులు, ప్రవృత్తులు భిన్నమైనవి కావడమే అందుకు కారణం. నాకు విశేష ఆసక్తి ఉన్న రెండు అంశాల%-% పర్యావరణం, సామాజిక నిరసనోద్యమాలు లో విశేష కృషి చేసిన విద్వత్‌పరులే నన్ను ఎక్కువగా ఆకట్టుకునేవారు. వారు కృషి చేసిన సంస్కృతులు, సందర్భాలు నా సొంత వాటికి పూర్తిగా భిన్నమైనప్పటికీ వారి నుంచి స్ఫూర్తి పొందాను, నేర్చుకున్నాను. యేల్ విశ్వవిద్యాలయంలో పర్యావరణ సామాజిక శాస్త్రవేత్త ', పర్యావరణ చరిత్రకారుడు ', పర్యావరణ మానవ శాస్త్రవేత్త 'లతో పలుమార్లు సుదీర్ఘ సంభాషణలు జరిపాను. మరో విద్వజ్ఞుడు 'తో తరచు సంవాదాలు జరుపుతుండేవాణ్ణి. ఆయన అప్పుడే ప్రచురించిన : ఆయన గ్రంథాలలో కెల్లా ఉత్తమమైనది అని నేను భావిస్తాను. యేల్‌కు వెలుపల రట్జెర్స్ విశ్వవిద్యాలయంలో తులనాత్మక అధ్యయనాల ప్రముఖుడుతోను, బెర్కెలీలోని సామాజిక శాస్త్రవేత్త తోను, బ్రాండెయిస్‌లో ప్రొఫెసర్‌గా ఉన్న అమెరికన్ పర్యావరణ చరిత్ర పథనిర్దేశకుడు సంబంధాలు నెరిపాను. ఈ విద్వజ్ఞులు అందరూ నేను అలవాటుపడని పరిశోధనా పద్ధతులు, శిక్షణ లేని విద్యా విభాగాలతో ఆఫ్రికా, ఆగ్నేయాసియా, ఉత్తర అమెరికాలో విశేష విద్వత్ కృషి చేసినవారు. అంతేకాకుండా కలకత్తా, ఢిల్లీలోని పండిత ప్రకాండుల వలే కాకుండా ఈ అమెరికన్ విద్యావేత్తలు ఎటువంటి అహం లేకుండా తమ కొత్త విద్యార్థులతో సైతం ఎంతో కలివిడిగా మాట్లాడే ఉదార స్వభావులు, సహృదయులు. వారంతా నా కంటే పెద్దవారయినప్పటికీ పేరు పెట్టి పిలిచినా ఆనందంగా ఆదరించేవారు. తమ భావాలపై నా మిమర్శలకు ప్రాధాన్యమిచ్చి నిశిత చర్చలు జరిపేవారు. ప్రస్తావిత జ్ఞాన పారంగతులు కలుసుకోవడం, సమాలోచనలు జరపడం ద్వారా నా మేధో దిగంతాలు విస్తరించాయి, నా జ్ఞానాసక్తులు వికసించాయి, మేధో ఆకాంక్షలు కొత్త లక్ష్యాలను నిర్దేశించాయి. వారి మాదిరిగానే నా పీహెచ్‌డీ థీసిస్‌ను పుస్తకంగా ప్రచురించాలని, పిదప రెండో పుస్తకం, ఆ తరువాత మూడో పుస్తకం రాయాలని

# ఆయుధాల పందేరం!



రాజ్యాంగాన్ని మనం అమలు చేసుకోవటం మొదలెట్టి 75 ఏళ్లవుతుండగా మన పాలకుల విపరీత పోకడలు దాన్ని కాస్తా భ్రష్టుపట్టించే దిశగా సాగుతున్నాయి. రాష్ట్రంలోని సరిహద్దులకు సమీపంగా వుండే మారుమూల ప్రాంతాల్లోని స్థానిక తెగలకూ, నివాసితులకూ ఆయుధాల లైసెన్స్‌లుమంజూరు చేయాలని అస్సాం మంత్రివర్గం బుధవారం నిర్ణయించటం ఆ కోవలోనిదే. సరిహద్దు ఆవలి నుంచి చొరబడి బెదిరింపులకు దిగేవారి నుంచి రక్షణ కోసం, వ్యక్తిగత భద్రత కోసం ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చెబుతున్నారు. 'జాతి, నేల, స్థానికత' కాపాడటం కోసమే ఇలా చేస్తున్నామని ఆయన ప్రకటించారు. బంగ్లాదేశ్ పొడవునావుండే రెండు జిల్లాల్లోని ఆరు ప్రాంతాల వాసులకు ఈ ఆయుధాల లైసెన్స్‌లు లభిస్తా యని ఆయన చెప్పారు. ఈ ప్రాంతాలన్నిటా ముస్లింల జనాభా ఎక్కువ. ఇప్పుడు జనం చేతికి తుపాకులందితే మత ఉద్రిక్తతలు పెరిగినప్పుడల్లా తుపాకులు మాట్లాడటం మొదలవుతుంది. ఇది ప్రభుత్వానికి మంచిదేనా? 1985 నుంచీ ఆ ప్రాంతాలవారు ఈ లైసెన్స్‌ల కోసం డిమాండ్ చేస్తుంటే గత ప్రభుత్వాలేవీ సాహసించలేదని, వాటికి ధైర్యంలేదని శర్మ వివరిస్తున్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకొనేది తమకు రక్షణ, భద్రత కల్పిస్తాయని, మౌలిక సదుపాయల కల్పనపై శ్రద్ధ పెడతాయని, తమ బతుకులు మెరుగుపరచటానికి అవసరమైన పథకాలు రూపొందిస్తాయని ఆశించబట్టే! ఇంతకూ 'ధైర్యం లేని' గత ప్రభుత్వాల్లో తాను మంత్రిగా పనిచేసిన కాంగ్రెస్, బీజేపీ ప్రభు త్వాలున్నట్టేనా? ఆ కాలాల్లోని ప్రభుత్వాలకు 'ధైర్యం' కలిగించేందుకు తాను చేసిందేమిటి? తాను విఫలమైన పక్షంలో దానిపై నిలదీయకుండా మౌనంగా ఎందుకు ఉండిపోయినట్టు? దాదాపు పాతికేళ్లుగా శర్మ రాజకీయాల్లో వుంటున్నారు. ఆయన కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల్లో కీలక శాఖలకు మంత్రిగా వ్యవహరించారు. 2015లో కాంగ్రెస్ నుంచి తప్పుకోవటానికి కూడా కారణం ఆ సర్కార్‌కు ధైర్యం లేదని కాదు. తన రాజకీయ ఎదుగుదలకు అప్పటి సీఎం తరుణ్ గొగోయ్ అడ్డంకిగా మారటం! దీన్నంతటినీ రాహుల్‌గాంధీని కలిసి మొరపెట్టుకోవాలని శర్మతీవ్రంగా ప్రయత్నించారు. కానీ జనాదరణగల యువ నాయకుల కన్నా పీఠాధిపత్యం నెరపే వృద్ధ తరం నేతలకే పెద్దపీట వేసే సంస్కృతిగల కాంగ్రెస్‌లో అది సాధ్యపడలేదు. నేపథ్యం ఏమైనా బీజేపీలో శర్మ బాగా రాణించారు. ఏనాటినుంచో ఆ పార్టీలో వున్న నేతలను తలదన్నే విధంగా ప్రకటనలిచ్చి వివాదాస్పదుడూ అయ్యారు. అందువల్ల పార్టీలో ఆయన పట్టు పెరిగింది గనుకే 2021లో బీజేపీ అధిష్ఠానం శర్మను అస్సాం ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది. కానీ గత ప్రభుత్వాలు తుపాకీ లైసెన్స్‌లు ఇవ్వకపోవటానికి వాటికి ధైర్యం లేకపోబట్టే అని ఆయన దేని ఆధారంగా నిర్ణయానికొచ్చారో చెప్పలేదు. శర్మ చెబుతున్న ప్రకారం ఆ ప్రభుత్వాలు సాహసించలేక పోబట్టి చాలామంది స్థానిక తెగలవారు బయటి వ్యక్తుల ఒత్తిళ్లకు లొంగి భూములు అమ్ముకోవాల్సి వచ్చింది. అక్కణ్ణించి వలసలు పోవాల్సి వచ్చింది. మరి ప్రభుత్వాల వైఖరి వల్ల జనం ఇన్ని ఇబ్బందులు పడుతుంటే ఆయన మౌనంగా మిగిలిపోవటం ఎందువల్ల? హిమంత గ్రహించాల్సిన విషయం ఒకటుంది. గతంలో ప్రజల నుంచి ఎన్ని డిమాండ్లు వచ్చినా అప్పటి ప్రభుత్వాలు ఆయుధ లైసెన్సులివ్వకపోవటానికి కారణం ధైర్యం లోపించి కాదు. అది అనైతికమూ, రాజ్యాంగ విరుద్ధమూ అని విశ్వసించటం వల్ల! అమెరికాలో పౌరులెవరైనా ఆయు ధాలు కొనుక్కోవచ్చు. అందుకు కొన్ని నిబంధనలున్నా ఆచరణలో అవి ఏమవుతున్నాయో అక్కడ తరచు జరిగే ఉదంతాలు గమనిస్తే అర్థమవుతుంది. అక్కడ సగటున 100 మంది పౌరులకూ 120.5 తుపాకులున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. నిరుడు తుపాకీ మరణాలు 30,000 మించాయి. అకారణంగా లేదా భయపడి తరచు అవతలివారిని చంపుతున్న ఉదంతాలు ఎక్కువ. ఆ దేశంలో కూడా హిమంత ప్రభుత్వం ఏకరువు పెడుతున్న నిబంధల వంటివే వున్నాయి. మానసికంగా సక్ర మంగా వుండి అవతలివారి నుంచి ప్రాణభయం ఉన్న 21 ఏళ్లు పైబడినవారందరికీ లైసెన్సులిస్తా మని హిమంత చెబుతున్నారు. ఏదైనా కేసులో శిక్షపడినా, శాంతికి దోహదపడతామని గతంలో ప్రభుత్వానికి బాండు రాసిచ్చినా అనర్హులవుతారట. అంతేగాక మానసికంగా, శారీరకంగా సరైన స్థితిలో వున్నవారికే లైసెన్సులు జారీచేస్తారట. ఒకసారంటూ కళ్లెం వదిలాక ఇవన్నీ నిజాయతీగా, చిత్తశుద్ధిగా అమలవుతాయా? అనుమానమే! అస్సాం మొదటినుంచీ సమస్యాత్మక రాష్ట్రం. అక్రమంగా చొరబడిన విదేశీయులను వెనక్కిపంపాలంటూ ఉవ్వెత్తున లేచిన విద్యార్థి ఉద్యమం, అటుతర్వాత ఉల్ఫా లాంటి ఉగ్రవాద సంస్థల ఆగడాలు తెలియంది కాదు. నిత్యం అపహరణలు, డబ్బు దండుకోవటం, హత్యలు ఒకప్పుడు చాలా అధికం. సరిహద్దు భద్రతా దళం(బీఎస్‌ఎఫ్) జవాన్లు, పోలీసులు ఉల్ఫా ఆటకట్టించాక అవి చాలావరకూ తగ్గిపోయాయి. ఇప్పటికీ బీఎస్‌ఎఫ్ జవాన్లు సరిహద్దుల్లో నిత్యం పహారా కాస్తుంటారు. సమస్య వుందనుకుంటే మరింతమందిని నియమించి, పటిష్ఠమైన పర్యవేక్షణ అమలు చేయటం పెద్ద కష్టం కాదు. అందుకు భిన్నంగా లైసెన్సులిస్తామంటే ప్రభుత్వం చేతులెత్తేసినట్టు కాదా? ఇలాంటి కారణాల వల్లే గతంలో ఛత్తీస్‌గఢ్‌లో సుప్రీంకోర్టు సల్వాజుడుంను రద్దుచేసింది. పైగా అస్సాంకు భారీయెత్తున పెట్టుబడులు తీసుకొస్తామని చెబుతూ శాంతికి విఘాతం కలిగించే ఇలాంటి విధానం అమలు చేయటం సరైందేనా? హిమంత ఆలోచించాలి.

# 20 సంవత్సరాలు దర్శకుడిపై నిషేధం.. అయినా తీసిన అద్భుత సినిమాలెన్నో..?



ఇరానియన్ సినిమా రంగంలో జాఫర్ పనాహి ఒక ముఖ్యమైన శక్తి. ఆయన సినిమా ప్రపంచం పాఠశాల దశలో ప్రారంభమై, అబ్బాస్ కియారోస్తామీ వంటి దిగ్గజుడి శిష్యరికంలో పరిపక్వమైంది. ఆయన తీసుకున్న కథలు ప్రజల చిన్న చిన్న జీవితాలు, వాటి వెనుక దాగి ఉన్న పెద్ద సామాజిక, రాజకీయ వాస్తవాలను నిశబ్దంగా విప్లవాత్మకంగా బయటపెడతాయి. నిషేధాలు, గృహ నిర్బంధం, సినిమా తీయొద్దని ప్రభుత్వం చెప్పినా పనాహి తన కథనాలతో ప్రభుత్వానికి ధీటుగా ఇరవై ఏళ్లుగా సవాలు చేస్తూనే ఉన్నాడు.

### ఉగ్రవాదంపై పోరాటం ఆగలేదు.. ఈసారి విధ్వంసమే : ప్రధాని నరేంద్రమోదీ

ఇరానియన్ సినీ దర్శకులు ఎన్నో వాస్తవమైన ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు వారి కథనాలు సెన్సార్ చేయబడతాయి, అక్కడ సినిమాలు నిషేధిస్తారు. అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో పాల్గొనడానికి, దేశం విడిచిపోవడానికి అక్కడ నిషేదాలు అడ్డం పడతాయి. దర్శకుడు జాఫర్ పానాహీకి అలాంటివి ఎన్నో ఎదురయ్యాయి. 2010 డిసెంబరులో జాఫర్ పానాహికి ఇరాన్ దేశ ప్రభుత్వం 20 సంవత్సరాల పాటు సినిమాలు తెరకెక్కించరాదని, దేశం విడిచిపోవద్దని నిషేధం విధించింది. అయితే, పానాహి ప్రతిస్పందనగా మరిన్ని సినిమాలు తీయడం మొదలుపెట్టారు.

### గద్దర్‌కు పురస్కారం రాకపోవచ్చు.. కానీ విమర్శే సినిమాగా మారి...

జాఫర్ పానాహి ఇరానియన్ గొప్ప సినీ దర్శకుల్లో ఒకరు. ఆయన మొదటి చిత్రం ది వైట్ బెలూన్ (1995)కి కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కెమెరా 'ద ఓర్' అవార్డు లభించింది. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా అనేక చలనచిత్రోత్సవాలలో గౌరవించబడ్డారు. అయితే ఇరానియన్ ప్రభుత్వంతో ఆయనకు విభేదాలు ఎదురయ్యాయి. తన సినిమాలకు ఎంచుకున్న అంశాలు అరెస్టులకు దారితీసాయి. సినిమాల నిర్మాణానికి అధికార అనుమతి తీసుకోవాల్సిన స్థితి ఏర్పడింది. అయినా ఆయన నోరు మూసుకు కూర్చోలేదు. సినిమాలు తీస్తూనే ఉన్నారు. ఆయన సినిమాలు.. చదివిన పత్రికలు కాదు. బతికిన జీవన అనుభవాలు.. ఇరాన్ ప్రభుత్వ నియంత్రణలు, మహిళలపై నియమాలు, శాస్త్ర నిషేధాలు %-% ఇవన్నింటినీ విమర్శిస్తూ, ఆయన కథనాలు ప్రజల జీవితాల్లో ఉన్న వాస్తవాలను చెబుతాయి. ఇవి లింగ వివక్ష, ప్రజా స్వేచ్ఛలపై సూటిగా మాట్లాడతాయి. పనాహి ఫిక్షన్ (కల్పన) డాక్యుమెంటరీ (నిజం)ల మధ్య వున్న సరిహద్దులను చెరిపేస్తాడు. ఆయన నాన్-ప్రొఫెషనల్ నటులు, రియల్ టైమ్ ఫుటేజీలు, దీర్ఘ కట్‌లేని షాట్లతో ఆయన తన సినిమాలను జీవన అనుభూతిగా మార్చుతాడు.

### ఉపకారానికి నిలువుటద్దం కృష్ణ నిర్బంధాలకు హాస్యంతో సమాధానం

పానాహీ తన తాజా చిత్రం 'ఇట్ వాస్ జస్ట్ యాన్ యాక్సిడెంట్'తో ఈ ఏడాది కేన్స్‌లో రెండవసారి కెమెరా 'ద ఓర్' అవార్డు అందుకున్నారు. ఈ సినిమా హాస్యంతో కూడిన తేలికపాటి శైలిలో చీకటి, విషాదకరమైన సంఘటనలను ఆవిష్కరిస్తుంది. ఇది ప్రతీకారంగా ఉండే కథ, అయినప్పటికీ ఇందులో హాస్యం, మానవత్వం ఎక్కువగా కనిపిస్తాయి. ఇది పనాహి అన్ని సినిమాల్లో కనిపించే ప్రధాన లక్షణం. ఇరానీయులలో హాస్యం ఆ సమాజానికి చెందిన ఒక ముఖ్యమైన లక్షణం. ప్రభుత్వం నాలుగు దశాబ్దాలుగా ప్రజలపై విషాదం, కన్నీళ్లు, బాధలు మోపే ప్రయత్నం చేస్తోంది. కానీ ఇరానీయులు మాత్రం ఎప్పుడూ హాస్యం, జోకులతో తిరిగి వస్తారు. ఇది ఇరానియన్ మనస్తత్వానికి ఒక సూచనగా అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమా వ్యక్తిగత అనుభవం కాదు గానీ, గత నాలుగు దశాబ్దాలుగా ఇలాగే బాధపడిన వారందరి అనుభవాల సంకలనం. ఈ సినిమాలోని పాత్ర నిజమైన వ్యక్తిపై ఆధారపడింది కాదు.


### ఈమె జీవితం నేటి తరానికి ఆదర్శం! నిషేధం లేకున్నా మారని పరిస్థితి

ఎవరికయినా కళ్లకు గంతలు కట్టి ఉన్నప్పుడు వినే ధ్వని చాలా కీలకమవుతుంది. ఎవరమయినా చూసే అవకాశం లేకపోతే, శబ్దాలపై దృష్టి పెడతాం. మాట్లాడుతున్నది ఎవరు మాట్లాడే వారిది ఎంత వయసు వారు ఏమి ఆలోచిస్తారు ఇట్లా ఆలోచిస్తాం. అలాంటి ఆలోచనలోంచే వచ్చిందే 'ఇట్ వాస్ జస్ట్ యాన్ యాక్సిడెంట్' సినిమా. 15 ఏళ్ల తర్వాత పనాహిపై ఉన్న నిషేధాలు ఎత్తివేశారు. తాను ప్రయాణించగలుగుతున్నాడు. కానీ నిషేధం లేనప్పటికీ, వాస్తవిక పరిస్థితి మారలేదు. తాను ఇప్పటికీ రహస్యంగా పని చేయాల్సి వస్తోంది. చాలా తక్కువ మంది నటీనటులతో, సిబ్బందితో పని చేయాలి. జాఫర్ పనాహి తనపై నిషేధం విధించినా స్వేచ్ఛను ఇచ్చినా లేదన్నా, ప్రభుత్వానికి నచ్చే రీతిలో సినిమాలు తీయలేదు. ఆయన సినిమాలు ఎప్పుడూ అధి కారిక వ్యవస్థకు ప్రత్యామ్నాయంగానే వుంటాయి.

### సినిమాను ఆయుధంగా మలిచి..

ఇన్ని కష్టాల మధ్య కూడా మీలో సినిమాపై ప్రేమను ఎలా నిలబెట్టుకుంటారు అని ఒక ఇంటర్వ్యూలో ఆయన్ని జర్నలిస్ట్ ప్రశ్నించారు. 'ఒకసారి సినిమా మీద ప్రేమ పెరిగితే, ఆ ఉత్సాహాన్ని ఎవరూ ఆపలేరు. నాకు సినిమా తీయడమే జీవితం. నా తర్వాతి సినిమా ఎప్పుడూ మరింత ఉత్తమమే అని నమ్ముతాను. ఇంట్లో లైట్, బల్బ్ మార్చమన్నా చేయలేను. కానీ సెట్లో అయితే, అన్నీ నేనే చేయాలి. అదే నాకు జీవితం. మీరు ఇంకా ఆ తపనను కలిగి ఉంటే, ఇంకా నాకు తీయాల్సిన ఉత్తమ సినిమా ముందుంది' అనే నమ్మకం మీకుంటే, మీ ఆనందాన్ని ఎవరూ హరించలేరు అన్నారు పనాహి. జాఫర్ పనాహి సినిమాల విజయం కేవలం కళాత్మక విజయం కాదు. అవి మనిషి స్వేచ్ఛ, జీవన విలువల గురించి చేసిన పోరాటం. ఆయన ప్రతి సినిమా చూపించేదే %-% మనల్ని చూస్తుంది. మనల్ని మనకు చూపిస్తుంది. సినిమా ఒక ఆయుధంగా ఎలా పనిచేయగలదో సినిమాలు చూపిస్తాయి.

# గద్దర్‌కు పురస్కారం రాకపోవచ్చు.. కానీ




ఇటీవల తెలంగాణలో గద్దర్ పురస్కారాలు ప్రకటించారు. దీంతో 14 ఏళ్ల తర్వాత సినీ కళా రంగంలో ప్రతిభకు గౌరవం దక్కనుంది. గతంలో నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డును ప్రవేశపెట్టారు. దీనికి అనుగుణంగానే జ్యూరీ చైర్ పర్సన్ జయసుధ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. వీటిని తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజుతో కలిసి అవార్డుల జాబితాను మొన్న ప్రకటించారు.

### ఉగ్రవాదంపై పోరాటం ఆగలేదు.. ఈసారి విధ్వంసమే : ప్రధాని నరేంద్రమోదీ

2014 నుంచి 2023 వరకు ఒక్కో సంవత్సరానికి గాను ఉత్తమ చలన చిత్రానికి గద్దర్ అవార్డును ప్రకటించారు. సినీ కళా రంగంలో వివక్షకు తావులేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే గద్దర్‌కు అందించే ఘనమైన నివాళి. ఆయన పేరుతో ఇచ్చే పురస్కారాలకు గొప్ప గౌరవం. తెలంగాణ వచ్చిన తర్వాత అసలు సినీ కళా రంగంలో అవార్డుల ఊసే లేకుండా అయిపోయింది. మళ్లీ నంది అవార్డును పునరుద్ధరించాలని పలువురు సినీ ప్రముఖులు కోరారు. దీంతో ప్రభుత్వం స్పందించి సినీ కళా రంగానికి ఇచ్చే నంది అవార్డుల స్థానంలో దివంగత విప్లవ గాయకుడు గద్దర్ అవార్డును ప్రవేశపెట్టారు.

20 సంవత్సరాలు దర్శకుడిపై నిషేధం.. అయినా తీసిన అద్భుత సినిమాలెన్నో..?

నేడు గద్దరే ఒక అవార్డు

గద్దర్ దళిత జాతిలో పుట్టి సామాజిక అసమానతలపై తన గళం, కలంతో సాంస్కృతిక చైతన్యమిచ్చాడు. అతని ఆట- పాటతో తెలంగాణ స్వరాష్ట్ర సాహిత్య సాంస్కృతిక రాజకీయ అస్తిత్వం కోసం కృషి చేశారు. బానిసత్వం, అణచివేతకు వ్యతిరేకంగా ప్రశ్నించాడు. కానీ ఈ ఆధిపత్య కుల, మతతత్వ పెట్టుబడిదారి రాజకీయ నాయకుల చేతుల్లోనే గద్దర్ సిద్ధాంతం ఓడిపోయింది. ఎందుకంటే దేశంలో ప్రతిష్టాత్మకమైన అవార్డులుగా పరిగణించే పద్మ అవార్డులలో అతనికి గుర్తింపునివ్వకపోవడమే దీనికి నిదర్శనం. తెలంగాణ ప్రభుత్వం గద్దర్‌కు పద్మ అవార్డుకు సిఫార్సు చేసినప్పటికీ.. ఆయనకు నక్సలైట్ భావజాలం ఉందనే పేరుతో ఆయనను పక్కన పెట్టారు. పైగా ఓ నాయకుడు తనకు ఎందుకు ఇవ్వాలనే ప్రశ్న కూడా లేవనెత్తారు. గద్దర్‌కు పురస్కారం రాకపోవచ్చు కానీ ఈ రోజు గద్దరే పురస్కారం కావడం గొప్ప విషయం.

ఉపకారానికి నిలువుటద్దం కృష్ణ

ఈ అవార్డు సమతకు సంకేతం

కోట్ల డబ్బులతో నడిచే సినిమా రంగంలో గద్దర్ అవార్డు ప్రవేశించి తెలంగాణలో సామాజిక చైతన్యానికి, సమానత్వానికి మారుపేరుగా నిలవనుంది. ఆనాడు గద్దర్ సినీ కళా రంగంలో కూడా వైవిధ్యమైన నటన పాటలతో ప్రజలను చైతన్య పరిచాడు. అమ్మ తెలంగాణమా.., మళ్లే తీగకు పందిరి వోలె... పొడు స్తున్న పొద్దు మీద... వంటి పాటలతో ప్రజలను ఉర్రూతలూగించాడు. మాభూమి సినిమాలోని 'బండెనక బండి కట్టి' అనే పాటను పాడడంతో పాటు పాటలో నటించాడు. ఆయన రాసిన "నీ పాదం మీద పుట్టు మచ్చనై చెల్లెమ్మ" అనే పాటకు ఉత్తమ గీతంగా నంది అవార్డు ప్రకటించినప్పటికీ ఆయన దానిని సున్నితంగా తిరస్కరించారు. సినీ కళా రంగంలో ఆయన పోషించిన పాత్ర పరిమితమే అయినప్పటికీ ఎంతోమందిని ప్రభావితం చేశారు.

### ఈమె జీవితం నేటి తరానికి ఆదర్శం! సినీ రంగంలో సమాన అవకాశాలేవి?

సినిమా రంగంలో అవార్డులు ఇవ్వడం ద్వారా కొత్తవారు సినిమా పరిశ్రమలోకి రావడానికి ప్రేరణ కల్పిస్తాయి. గద్దర్ అవార్డు ఇవ్వడం అంటే సినీ కళా రంగం వైపు రావడానికి ప్రేరణ ఇవ్వడంతో పాటు ఆ రంగంలో సమాన అవకాశాలకు పెద్దపీటగా భావించాలి. ఇప్పటికీ ఈ రంగాన్ని మెజారిటీ అగ్రకుల ఆధిపత్య వర్గాలే శాసిస్తున్నారు. పేద బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చే నటులకు ఆదరణ లేదు. ఈ అవార్డుల తోనైనా ఇలాంటి వివక్షను తొలగించాలి. ప్రభుత్వం చిన్న కళాకారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి గొప్ప కళాకారులగా తీర్చిదిద్దాలి. మెజారిటీ ప్రజలుగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు సినిమా రంగంలో రాణించడం అంతంత మాత్రమే.

### వాటికి వర్తింపజేయాలి!

గద్దర్ ఈ గడ్డపై సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి. మరి ఇప్పుడు గద్దర్ అవార్డు ఎంపికలో కూడా ఆయన సైద్ధాంతిక ఆలోచన, స్ఫూర్తిని కొనసాగించాలి. చిన్న సినిమాలకు అవార్డు రూపంలో ప్రోత్సాహం అందించాలి. ప్రస్తుతం యూట్యూబ్ జానపద పాటలు, షార్ట్ ఫిలిమ్స్, వెబ్ సిరీస్‌కు ఆదరణ పెరుగుతుంది. కావున వీరికి కూడా ఈ అవార్డును వర్తింపజేయాలి. అప్పుడు చిన్న కళాకారులను ప్రోత్సహించినట్లు అవుతుంది.

# డాక్టర్ కే లక్ష్మణ్ నాయక్ కి ఘన సన్మానం



కడప (కదిలించే వార్త) మే 31: కడప పట్టణంలోని పాత రిమ్స్ హాస్పిటల్ నందు జోనల్ మలేరియా కార్యాలయంలో శనివారం జోనల్ మలేరియా అధికారి డాక్టర్ కే. లక్ష్మీ నాయక్ పదవీ విరమణ సందర్భంగా (ఏపీ మాల మహానాడు జాకట విజయ శేఖర్ వర్గం) వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యరాజు కలసి శాల్వ కప్పి పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది మాసాలుగా రాయలసీమ లోని 8 జిల్లాలలో నిజాయితీగా క్షేత్రస్థాయిలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం కింద ఎంతో క్రమశిక్షణతో పనిచేసి అందరి మన్ననలను పొందిన డాక్టర్ కే. లక్ష్మీ నాయక్ సేవలను ఆయన కొనియాడుతూ పదవి విరమణ తదనంతరం ఆరోగ్యంగా శేష జీవితాన్ని గడపాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, ల్యాబ్ టెక్నీషియన్లు జహంగీర్ బేగ్, ఎం ఓబులేసు, టైపిస్ట్ మనోజ్, డ్రైవర్ ఎస్.కె పీర్ భాష, టీఎస్ డబ్ల్యూ మహబూబ్ బాషా, విజయ్ కుమారి, ఎం పి హెచ్ ఎ లు సుబ్బరామయ్య, శ్రీనివాసులు, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



వేంపల్లె : (కదిలించే వార్త) మే 31: స్థానిక గండి రోడ్డులో వైయస్సార్సీపి వార్డు మెంబర్ సురేంద్ర ఏర్పాటు చేసిన ప్రణవ్ డ్రింకింగ్ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. శనివారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి వెంకట సతీష్ కుమార్ రెడ్డి, స్థానిక జడ్పిటిసి వెంకట రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్ వేణుగోపాల్ తో కలిసి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ ను అందించేందుకు వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తక్కువ ధరకే పేద ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడం శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల ఉపాధ్యక్షులు మునీర్ భాష, ఎంపీటీసీ బ్రహ్మయ్య, కటిక చంద్రశేఖర్, రంతులా ఖాన్, బాబా షరీఫ్, వైయస్సార్సీపీ నాయకులు ముత్యాల రమేష్ బాబు, బాలాజీ, నాగేంద్ర తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టిసి బస్సు ను ఢీకొన్న ద్విచక్ర వాహనం

## ఒకరికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం



పులివెందుల (కదిలించే వార్త) మే 31: పులివెందుల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ద్విచక్ర వాహనం ఆర్టిసి బస్సును ఢీకొనడంతో ఇరువురికి గాయాలైన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు పెద్ద రంగాపురం గ్రామానికి చెందిన హరి తన సొంత పని నిమిత్తం పులివెందులకు వస్తుండగా, జయమ్మ కాలనీ చెందిన హుస్సేన్ పీరా అనే వృద్ధుడు పట్టణంలోకి వస్తా అని హరిని లిఫ్ట్ అడిగి ద్విచక్ర వాహనం ఎక్కాడు అయితే ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోకి రాగానే బస్టాండ్ లోపలికి వెళుతున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో హరికి తలకు తీవ్ర గాయాలు కాగా, హుస్సేన్ పీరా కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. హరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కడప ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. హుస్సేన్ పీరా తలకు చేతులకు గాయాలు కావడంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు ఈ విషయమై ఇంకా తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని పోలీసులు తెలిపారు.

## ఉచిత యోగా శిక్షణ తరగతులు

# సద్వినియోగం చేసుకోండి



పులివెందుల (కదిలించే వార్త) మే 31: పులివెందుల మున్సిపాలిటీ కార్యాలయంలో నేటి నుంచి ఉచిత యోగ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. యోగాంధ్ర 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా జూన్ 1 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వెంకటరామి రెడ్డియోగా గురువు చే ఉచితముగా యోగా శిక్షణా తరగతులు ప్రతిరోజు సాయంత్రం 04.00 గంటల నుండి 05.00 గంటల వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. కావున ఆసక్తిగల ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9866556183, 9866470312,7799840842,6302118863,యోగా గురువు 9441011085 మొబైల్ నెంబర్ లకు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

## పులివెందుల సబ్ జైలు ను సందర్శించిన

# సీనియర్ సివిల్ జడ్జ్ బాబా ఫక్రుద్దీన్..



పులివెందుల (కదిలించే వార్త) మే 31: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి యామిని వారి సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ పులివెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను శనివారం సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించి , లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు,జైలు లోపల ఖైదీల హక్కులు,ఉచిత న్యాయ సహాయము,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము,ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను,ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు,ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు,అనంతరం జైలు పరిసరాలను,రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది.ఏవైనా సమస్యలుంటే పులివెందుల మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమములో పులివెందుల సబ్ జైలు సూపర్డెంట్,ప్యానల్ న్యాయవాదులు, మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# టిడిపి మహానాడు మొదటి విజయ కీర్తి

**కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి కే చెందుతుంది**

**టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య**



కడప (కదిలించే వార్త) మే 31: కడప జిల్లాలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన మహానాడు విజయవంతం కావడానికి ఆద్యుడు ప్రధముడు కమలాపురం టిడిపి ఇన్చార్జి పుత్త నర్సింహారెడ్డి ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి లేనని టిడిపి నగర పార్టీ ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య అన్నారు. కడపలో మీడియాతో మాట్లాడుతూ మోకాలి ఆపరేషన్ చేయించుకున్న పెద్దాయన కమలాపురం టిడిపి ఇన్చార్జి పుత్త నర్సింహారెడ్డి తనయుడు తన ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డిని ప్రోత్సహిస్తూ ఇంతటి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేలా చేశారన్నారు కేవలం 20 రోజుల్లో 150 ఎకరాల భూమిని చదివి చేయడమే కాకుండా అన్ని సౌకర్యాలతో మహానాడుకు స్థలాన్ని సిద్ధం చేసిన ఘనత తండ్రీకొడుకులకే చెల్లుతుందన్నారు. పబ్బాపురం ప్రాంత రైతులతో మాట్లాడి వేదిక కోసం 150 ఎకరాలు వెహికల్ పార్కింగ్ కోసం దాదాపు 400 ఎకరాలు పైన సేకరించి తన మనుషులతో జెసిబి, టిప్పర్లు, ట్రాక్టర్లు పెట్టి రోజుకు 200 మంది వర్కర్లకు భోజనాలు పెడుతూ భూమిని చదును చేసి,మహానాడు సభకు జనాలను తరలించి కడప జిల్లా పౌరుషాన్ని దేశానికి తెలిసేటట్లు కష్టపడి కృషిచేసిన కమలాపురం ఎమ్మెల్యే గౌ కృష్ణ చైతన్య రెడ్డి కి అలాగే మోకాలు ఆపరేషన్ చేసుకున్న తెర వెనుక నుండి ఈ కార్యక్రమాన్ని మానిటరింగ్ చేసిన పెద్దాయన పూత్తా నరసింహారెడ్డి కి కడప నగర టిడిపి కార్యకర్తల తరపున మీకు శతకోటి వందనాలు అని కడప నగర టిడిపి ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య అన్నారు.

# కూటమి ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు !

-అధికారంలోకి వచ్చి ఒక్క హామీనీ పూర్తిగా అమలు చేయలేదు

-మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు

-చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జూన్ 4న 'వెన్నుపోటు దినం' పేరుతో నిరసనలు

- నిరసనలతో చంద్రబాబు కళ్ళు తెరిపిస్తాం

- కడప వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి..




కడప (కదిలించే వార్త) మే 31: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని కడప వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి మండిపడ్డారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమం పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బద్వేల్ ఎమ్మెల్యే సుధా, మాజీ డిప్యూటి సిఎం అంజాద్ బాషతో కలిసి ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్కరోజు కూడా ప్రజల గురించి ఆలోచన చేయని ఒక దుర్మార్గమైన పాలనను దేశంలోనే మొదటిసారిగా చూస్తున్నామని అన్నారు. ఈ వంచనను ప్రశ్నిస్తూ వైయస్ఆర్సీపీ తలపెట్టిన వెన్నపోటు దినం నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్ళు తెరిపిస్తామని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు తమ నిరంకుశ, అరాచక విధానాలను పరిచయం చేసిందన్నారు. కూటమి పార్టీలు మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది అవుతున్నా, ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా, అడ్డంగా ప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదన్నారు. వైఫల్యాలను ప్రశ్నించకుండా రాష్ట్రంలో ప్రభుత్వమే భయోత్పాతాన్ని సృష్టించిన చరిత్ర కూడా ఎప్పుడూ ఎవరూ చూసి ఉండరని, అధికారంలో వచ్చిన తొలిరోజు నుంచే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతూ, ఏడాదిలోనే తొంబై తొమ్మిదిశాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌దన్నారు. అలాగే విప్లవాత్మక వ్యవస్థలను సృష్టించి, ఆచరణలోకి తీసుకువచ్చి, ప్రజల వద్దకే సుపరిపాలనను తీసుకువెళ్ళి అందించి చరిత్ర సృష్టించారన్నారు. దానికి భిన్నంగా ఆ వ్యవస్థలను విధ్వంసం చేస్తూ, అరాచక పాలనను ఏడాదిలోనే చంద్రబాబు ప్రజలకు చవిచూపించారని , అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎటువంటి దారుణాలకు పాల్పడవచ్చో కూడా చంద్రబాబు నిరూపించారన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలపై ఆనాడే వైయస్ జగన్ స్పందిస్తూ, వాటిని అమలు చేసే ఉద్దేశం చంద్రబాబుకు లేదని, ప్రజలను మోసం చేయడానికే ఇటువంటి హామీలు ఇస్తున్నారని చాలా స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం చాలా కష్టమని చెబుతున్నారని, సంపద సృష్టిస్తానని, పేదల బతుకుల్లో వెలుగులు తీసుకువస్తానంటూ మాట్లాడిన చంద్రబాబు ఇప్పుడు పీ-4 అంటూ కొత్త డ్రామాలు మొదలు పెట్టారన్నారు. 1995లో సొంత మామనే వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చి తరువాత 1999, 2014, 2024లోనూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. గతంలో హామీలను అమలు చేస్తానంటూ అబద్దాలు చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు బరితెగించి, హామీలను అమలు చేయడం కుదరదంటూ అడ్డంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పులి సునీల్ కుమార్, షఫీ, శంకర్ రెడ్డి, యానదయ్య, వెంకటేశ్వర్లు, దాసరి శివ షఫీ వినోద్ లు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కాంలో జగన్ బ్యాచ్ కి జైలు తప్పదు..ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు**

**జూన్ 4న విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు కార్యక్రమం**

**సచివాలయం ఉద్యోగిని బెదిరించిన వ్యక్తి చర్యలు తప్పవన్న ఎమ్మెల్యే**





అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 31: గాలి జనార్దన్ రెడ్డి తరహాలో లిక్కర్ స్కామ్ లో జగన్ అండ్ కో కూడా జైలుకు వెళ్లక తప్పదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో శనివారం ఆయన పలు కాలనీల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా నారాయణపురం గ్రామపంచాయితీలోని సోమనాథ్ నగర్ చౌరస్తా నుంచి పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. అనంతరం 41వ డివిజన్ లోని హనుమాన్ కాలనీ 60వ సచివాలయం వద్ద పింఛన్లు పంపిణీ చేశారు. ఆతర్వాత 50వ డివిజన్ లోని టి.టి.డి కళ్యాణమండపం వద్ద జరిగిన పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు. 44వ డివిజన్ 1వ రోడ్డు ఏడీసీసీ బ్యాంకు వద్ద కూడా పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి నెల సచివాలయం సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్ల పంపిణీ చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. తమకు నెల నెల క్రమం తప్పకుండా ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 3వేల రూపాయలు ఉన్న పింఛన్ ను 4వేలకు పెంచామన్నారు. పూర్తిగా అనారోగ్యానికి గురైన వారికి 15వేల రూపాయలు పింఛన్ ఇస్తున్నట్టు తెలిపారు. జూన్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే మే 31 తారీఖునే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి దగ్గర నుంచి కిందిస్థాయి కార్యకర్త వరకు నేరుగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇస్తున్నామంటే తెలుగుదేశం ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో ఒకసారి తెలుసుకోవాలన్నారు. వైసీపీ హయాంలో 2వేలు ఉన్న పింఛన్ ను 3వేలు చేసేందుకు ఐదేళ్లు పట్టిందని కామెంట్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. 200 అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభించామన్నారు. ప్రజల భూములను కాజేసే విధంగా ఉన్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసినట్లు



వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 7లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి 6లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కడపలో మహానాడు అత్యంత ఘనంగా జరిగిందని 7 నుంచి 8లక్షల మంది జనం పాల్గొన్నారన్నారు. ఇది చూసిన వైసీపీ నాయకులకు మైండ్ బ్లాక్ అయిందన్నారు. అందుకే వారు ఏం చేయాలో తెలియక వెన్నుపోటు దినోత్సవం అంటూ హడావిడి చేస్తున్నారన్నారు. జూన్ 4వ తేదీన తాము విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మైనింగ్ కేసుల్లో గాలి జనార్దన్ రెడ్డి, రాజగోపాల్, ఐఏఎస్ శ్రీలక్ష్మి వంటి వారు జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. అప్పట్లో జగన్ రెడ్డి చేసిన పనుల వల్ల ఐఏఎస్ లు, మంత్రులు కూడా జైలు బాట పట్టారన్నారు. ఇప్పుడు లిక్కర్ స్కాంలో కూడా ధనుంజయ రెడ్డి, గోవిందప్ప తో పాటు వైసీపీ హయంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు చివరకు జగన్ కూడా జైలుకు వెళ్లక తప్పదన్నారు. టీడీపీ హయాంలో ఇలాంటి తప్పులు ఎక్కడ జరగనివ్వలేదన్నారు. రెండు రోజుల క్రితం సచివాలయం ఉద్యోగిని స్థానిక టిడిపి నాయకుడు ఫోన్లో దూషించిన సంఘటన మీద ఖచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. ఉద్యోగుల మీద ఎవరైనా దురుసుగా వ్యవహరిస్తే ఉపేక్షించేది ఉండదన్నారు. ఏ పార్టీ అయినా చర్యలు ఉంటాయన్నారు. ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకెళ్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, ఎమ్మార్వో, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారీ వర్షాలను ఎదుర్కోడానికి సన్నద్ధంగా ఉండాలి

**సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు**

**అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**రాబోయే వర్షాకాలంలో భారీగా వర్షాలు కురుస్తాయని**

**నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు, కాలవల నీటి**

**ప్రభావం పరిస్థితిని సమీక్షించాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి,(కదిలించే వార్త) మే 31: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు హాల్ నందు ప్రస్తుత వర్షాకాలంలో వచ్చే మూడు నెలలపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీనిని ఎదుర్కొనడానికి యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీటి పారుదల శాఖ జిల్లాలో వర్షాల కారణంగా చెరువులకు, కాలువలకు ఎక్కడా గండి పడకుండా చూడాలని, దీనికోసం ముందుగానే వాటిని పరిశీలించి నివేదిక తయారు చేయాలని కలెక్టర్ చెప్పారు. మండల స్థాయిలో ఎంపిడిఓ, తాహసీల్దార్, నీటిపారుదలశాఖ ఏఈలు కమిటీగా ఏర్పాటై, క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. గండి పడే అవకాశం ఉన్నచోట తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయితీ శాఖ గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుధ్య పనులను నిర్వహించాలని, దోమలు విజృంభించకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో మలేరియా, డెంగీ, విష జ్వరాలు విజృంభించే అవకాశం ఉందని, దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై పంచాయితీ కారర్యదర్శులు, ఈఓపిఆర్‌డిలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో మడకశిర, రొల్ల ప్రాంతాలలో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదేశించారు వ్యాధులు విజృంభించకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని రకాల మందులను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. అవసరమైతే వైద్య శిబిరాలను నిర్వహించేందుకు సైతం సిద్ధం కావాలన్నారు. నిరంతరం వైద్య పరీక్షలను నిర్వహించాలని, ఆశా, ఏఎన్ఎంలు ప్రతిరోజూ గ్రామాల్లోకి వెళ్లి ప్రజల ఆరోగ్యపరిస్థితిపై వాకబు చేయాలని ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరావర్షాకాలంలో త్రాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీటి కొరత తలెత్తకూడదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ క్లోరినేషన్ చేయాలని, ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభం చేయాలని సూచించారు. చేతి బావులవద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్టు చూడాలన్నారు. త్రాగునీటి పథకాల దగ్గర నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. రెవెన్యూ శాఖ వర్షాలవల్ల ప్రమాదాలు జరగకుండా సిద్ధంగా ఉండటంలో రెవెన్యూ శాఖది కీలక పాత్ర అని అన్నారు. పిడుగుల బారిన పడకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని చెప్పారు. దీనికోసం విస్తృత ప్రచారం చేయాలన్నారు. మండల, డివిజన్, జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జూన్ మూడో తేదీన విపత్తుల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డిపిఓ సమత, ఫిరోజ్ బేగం ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రతిష్టాత్మకంగా సీఏ ల క్రికెట్ టోర్నీ


## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి..




అనంతపురం అర్బన్,(కదిలించే వార్త) మే 31: అనంతపురం చార్టర్డ్ అకౌంటెంట్స్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ టోర్నీ జరగనుంది. నగరంలోని ఆర్డీటీ స్టేడియం రెండవ మైదానంలో ఉదయం 8 గంటలకు ఈ టోర్నీ ప్రారంభం కానుంది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై టోర్నీని ప్రారంభించనున్నారు. చార్టర్డ్ అకౌంటెంట్లతో పాటు బ్యాంకర్లు, డాక్టర్ల మధ్య మ్యాచులు జరగనున్నాయి. వల్లభ డెవలప్పర్స్, బౌన్స్ కిడ్స్ క్లబ్ అండ్ గేమ్ జోన్ సహకారంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ టోర్నీలో విన్నర్స్, రన్నర్స్ జట్లకు ఆదివారం సాయంత్రం బహుమతులు ప్రదానం చేయనున్నారు. కాగా, టోర్నీకి సంబంధించిన పోస్టర్ ను నగరంలోని అర్బన్ టీడీపీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నేషనల్ కౌన్సిల్ మెంబర్ గుత్తా ప్రభాకర్ నాయుడు, టోర్నీ నిర్వాహకులు మధు, సుధీర్ కుమార్, స్పందేష్ పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఐ టీ వింగ్

# వైస్ ప్రెసిడెంట్ గా ఎద్దుల జనార్దన్ రెడ్డి



వేముల (కదిలించే వార్త) మే 31: వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా వేముల మండలం చింతల జుటూరు గ్రామం కి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల జనార్దన్ రెడ్డి నీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక అయినటువంటి ఎద్దుల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఇంతటి అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి,అలాగే కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి,సునీల్ పోసింరెడ్డి కి రుణపడి ఉంటాను అని, అలాగే నా పదవికి సహకరించిన పులివెందుల, వేముల వైఎస్ఆర్సీపీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.నాపై నమ్మకం తో ఇంతటి పదవి ఇచ్చిన పార్టీ పెద్దలకు రుణపడి ఉంటాను అని,పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కష్టపడి పని చేస్తాను అని,2029 లో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని,2029 లో రాష్ట్రం లో వైఎస్ఆర్సీపీ జెండాను ఎగురవేసి మా నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ మరోసారి ముఖ్యమంత్రి నీ చేసుకుంటాం అని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఐ టీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ ఎద్దుల జనార్దన్ రెడ్డి తెలిపారు.

### విలువలతో కూడిన విద్య పిల్లల భవిష్యత్తుకు

# ఎంతో ఉపయోగపడుతుంది

పోలీస్ పిల్లల సమ్మర్ క్యాంపు-2025 ముగింపు

కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ వెల్లడి



అనంతపురం, (కదిలించే వార్త) మే 31: స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు పోలీస్ పిల్లల సమ్మర్ క్యాంపు-2025 ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొని ప్రసంగించారు.

**జిల్లా ఎస్పీ ప్రసంగం :**

పిల్లలకు విలువలతో కూడిన విద్య చాలా ముఖ్యం. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఈ దిశగా సపోర్ట్ చేయాలి. కేవలం చదువే కాకుండా పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడే ఇతర రంగాలలో రాణించే విధంగా నేర్పించాలి. వేసవి సెలవుల్లో పిల్లలు ఫోన్లు, టి.వి లు, ల్యాప్ టాప్ లతో సమయం వృథా చేయకుండా వారిలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి ప్రతీ ఏటా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ పిల్లల సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహిస్తున్నాం. ఇక్కడ నేర్చుకున్నవి మరింత మెరుగు పడటానికి వారంలో కనీసం రెండు మూడు గంటలైనా సాధన చేయించాలని తల్లిదండ్రులను కోరారు. పిల్లల శారీరక, మానసిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడటమే కాకుండా పిల్లలకు ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా సంబంధిత అంశాలను ఈ సమ్మర్ క్యాంపులో అందించడం జరిగింది. పిల్లలకు వేసవి సెలవులను ఆసక్తికరంగా గడిపే అవకాశం, పిల్లలకు నైపుణ్యాలు లభించాయి. అనంతరం... సమ్మర్ కోచింగ్ క్యాంపులో వివిధ పోటీలలో రాణించిన విద్యార్థులను అభినందిస్తూ మై భారత్ విభాగం వారి సహకారంతో మెడల్, మెమొంటో, ప్రశంసా పత్రాలను ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, మై భారత్ స్టేట్ కో ఆర్డీనేటర్ భరత్ కుమార్, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, బాబు, రాముడు, ఆర్ ఎస్ ఐ లు మగ్బూల్ బాషా, బాబ్జాన్ , రమేష్ నాయక్, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, సూర్యకుమార్, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ మరియు పోలీస్ రక్షక్ ప్రీప్రైమరీ స్కూల్ పిల్లలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం, (కదిలించే వార్త) మే 31: పాత కేసుల్లోని నిందితులు, ట్రబుల్ మాంగర్స్ లపై ప్రత్యేక దృష్టి ఇళ్లు, దుకాణాలు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నేరాల అడ్డుకట్ట కోసం ముందస్తు చర్యలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో ఆయా పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన చేశారు. అంతేకాకుండా... రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో... పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆయా గ్రామాలలో తెలియజేశారు.





## రాష్ట్రంలో ఒక రోజు ముందే పెన్షన్ల పండుగ ..

పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత .





రొద్దం,(కదిలించే వార్త) మే 31: రొద్దం :రాష్ట్రంలో ఒక రోజు ముందే పెన్షన్ల పండుగ నెలకొందని మంత్రి సవితమ్మ తెలిపారు. రొద్దం మండలం నారానాగేపల్లి గ్రామంలో పెన్షన్ల ,పంపిణీ,దీపం 2 పథకం కింద ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవితమ్మ పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తూ, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, విడతలవారీగా కాకుండా ఒకేసారి పెన్షన్లను వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రూ.3 వేలకు పెన్షన్లు పెంచుతానని చెప్పి... అయిదేళ్ల పాటు విడతలవారీగా రూ.250లు చొప్పున పెంచుకుంటూ వెళ్లారన్నారు. సామాజిక పెన్షన్లు ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు నేడు నెలకు రూ.4 వేల చొప్పున పెన్షన్లు చెల్లిస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల కడుపునింపుతున్నారన్నారు. అక్కా చెల్లెమ్మలకు మేలు కలిగేలా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమని మంత్రి సవితమ్మ తెలిపారు. ఒకపక్క సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు కూడా శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు.9 నెలల్లో రొద్దం మండలంలో 11 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీలు ,బ్రిడ్జి ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అదేవిధంగా ఎం జె బి స్కూల్ నిర్మాణం కోసం 17.5 కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభించామని తెలిపారు . 50 లక్షల రూపాయల నిధులతో ప్రభుత్వ వైద్యశాలలో ఒక నూతన బిల్డింగ్ ప్రారంభించామని, అదేవిధంగా రైతులకు విద్యుత్ అందించాలని ఉద్దేశంతో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో దొడగట్టలో సబ్ స్టేషన్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు . త్వరలో గౌరాజు పల్లి వద్ద సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తామన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా 44 గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు, ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టామని, అన్న క్యాంటీన్లు ఓపెన్ చేసి పేదవాడి కడుపు నింపుతున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు. స్కూలు ప్రారంభం కాగానే తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి 15,000 రూపాయలు అందజేస్తామని ,రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయబోతున్నామని , మహిళలకు ఆగస్ట్ 15 వ తేదీ నుండి ఉచిత బస్సు కూడా అమలుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



### ప్రతి నిరుపేద పెన్షన్ దారుడికి కూడా

# ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేస్తున్నాం

రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి గ్రామస్థాయి నాయకులు ప్రతి ఒక్కరూ పాలుపంచుకుంటూ పెన్షన్ పంపిణీ చేపడుతున్నాం..

ప్రభుత్వం మీ వెంట ఉంది అనే నమ్మకాన్ని కల్పించడమే పేదల సేవలో ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం

భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి అతి పెద్దఎత్తున పెన్షన్ల పంపిణీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది

మాటను నిలబెట్టుకోవాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇవాళ ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్నారు

రాబోయే కాలంలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకం అమలు చేస్తాం

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్..





అనంతపురం,(కదిలించే వార్త) మే 31: కూడేరు మండలం గోట్కూరు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెలా ఒకటో తారీకుగానీ, అది ఆదివారం అయితే అంతకు ముందు రోజు పేదల సేవలో పేరుతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా ప్రతి నిరుపేద పెన్షన్ దారుడికి కూడా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర నుంచి గ్రామస్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పాలుపంచుకుంటూ సమాజంలో ఉన్న ప్రజానీకంతో మమేకమవుతూ ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. పేదల సేవలో ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం ప్రభుత్వం మీ వెంట ఉంది అనే నమ్మకాన్ని కల్పించడంతోపాటు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు ఎప్పటికప్పుడు ఇదొక అవకాశంగా భావిస్తున్నామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి అతి పెద్దఎత్తున పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన మొత్తంకన్నా కూడా విభజించినటువంటి రాష్ట్రంలో ఇవాళ ఖర్చు పెడుతున్నటువంటిది చాలా ఎక్కువ మొత్తమని, 4 వేల నుంచి 15 వేల రూపాయలు వరకు దాదాపు 60 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం



జరుగుతోందన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లుఇవ్వలేదని, ఇంత ఎక్కువ మందికి కూడా ఇవ్వలేదన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఒకవైపు ప్రభుత్వాన్ని నడపడమే కష్టమైన పరిస్థితులు ఉన్నాయని, ఏ రోజుకారోజు సమస్యలను ఎదుర్కొంటూ ఉన్నా కూడా మాటను నిలబెట్టుకోవాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇవాళ ప్రతి ఒక్క హామీని అమలు చేసే ప్రక్రియలో ముందుకు సాగుతోందన్నారు. రాబోయే కాలంలో రైతులు వ్యవసాయ పనులు మొదలుపెట్టే లోపలే రైతులకు ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ, ఈ సీజన్ స్కూల్ ఓపెన్ అయ్యి చదువుతున్నటువంటి పిల్లలకి ఇవ్వాల్సిన తల్లికి వందనం పథకం డబ్బు కూడా వెంటనే విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎంత భారమైన కూడా ఒకవైపు సంక్షేమ పథకాలు నడుపుతున్నామన్నారు. ఐదేళ్లపాటు గత ప్రభుత్వం పెట్టి పోయిన బకాయిలు 10 లక్షల కోట్లకు దాటినా బకాయిలు, వెంటనే ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లే 1 లక్ష 14 వేల కోట్లు పైచిలుకు ఉన్నాయన్నారు. తీవ్రమైనటువంటి ఒత్తిడిలో ఉన్నామని, ఒక వైపు ప్రభుత్వ ఆదాయం బొటాబొటిగా సరిపోతున్న పరిస్థితుల్లో వచ్చే ఆదాయం జీతాలు ఇవ్వడానికి, వడ్డీలు కట్టడానికి సరిపోతాఉంటే ప్రతిరోజు కూడా రేపు ఎలా గడపాలనే ఆలోచనతో ఉన్నామని, సంపద సృష్టి అనేటువంటిది గత ప్రభుత్వం చేయడం మూలానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా పెట్టుబడులు తెస్తోందని, పరిశ్రమలు వస్తే ఒకవైపు రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుంది, రెండవ వైపు యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. ఇవాళ ఆర్సెలర్ మిట్టల్ అనే సంస్థ రెండు లక్షల కోట్లు పెట్టుబడి పెడుతున్నారంటే 4 ఏళ్లలో దాదాపు అందులో 10 శాతం 20 వేల కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి జీఎస్టీ పన్నుల రూపంలో వస్తుందని, ఇలా పెట్టుబడులు వస్తే పన్నులు వస్తాయి, ఆ పన్నులతో పేదలను కాపాడుకునేటువంటి పనులు చేయొచ్చు, పేదలకు పథకాలు ఇవ్వచ్చని, మరోవైపు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చన్నారు. ఇవేవీ లేకుండా ఐదేళ్లలో పరిశ్రమలను పారద్రోలి పెట్టుబడులు లేకుండా చేసి ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చినటువంటిది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అని, మళ్లీ గాడిన పెట్టేటువంటి ప్రయత్నం చేస్తున్నామన్నారు. చాలా కష్టతరమైన పరిస్థితని, అయినా సరే చంద్రబాబు నాయుడు సుదీర్ఘ పాలనా అనుభవం కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ప్రభుత్వాన్ని ఇవాళ ముందుకు నడిపించగలుగుతున్నామన్నారు. ఏది ఏమైనా ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జిల్లాలో 2,77,834 మంది పింఛన్ దారులకు 124 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నామన్నారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు రోజు అయినందున ఒకరోజు ముందుగానే పింఛన్ లను ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సజావుగా పింఛన్ల పంపిణీ చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, డీఆర్డీఏ పిడి శైలజ, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ కుల్లాయిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అమూల్యమైనవి మీ సేవలు..

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

పదవీ విరమణ మహోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు..





అనంతపురం(కదిలించే వార్త) మే 31: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శనివారం సాయంత్రం పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నిరోజులు ప్రభుత్వానికి సేవ చేస్తూ ఈరోజు పదవీ విరమణ చేస్తున్న అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సామూహికంగా నిర్వహించిన పదవీ విరమణ మహోత్సవం జీవితకాలం గుర్తించుకునే అరుదైన కార్యక్రమం అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ ఆరోగ్యం బాగుండాలని, వారంతా వారి అలవాట్లు, కుటుంబ సభ్యుల పట్ల నిర్వర్తించాల్సిన కర్తవ్యాలను నెరవేర్చుకోవాలని, భవిష్యత్తులో మీ కుటుంబానికి, మీ పిల్లలకు సహకారంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం.. శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేత : ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన కలెక్టరేట్ ల్యాండ్ రిఫార్మ్స్ ప్రత్యేక తహసిల్దార్, గార్లదిన్నె, రాయదుర్గం సీఎస్టీడిలు, సోషల్ వెల్ఫేర్ సూపరింటెండెంట్, జూనియర్ లెక్చరర్లు, తదితర 33 మంది అధికారులు, ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారందరికీ శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేశారు. అందించిన మొక్కను జాగ్రత్తగా నాటాలని, ప్రతిరోజు నీరు పోయాలని, దానిని పెరిగి పెద్దయ్యే వరకు సంరక్షించాలని సూచించారు. ఇది నేను పదవీ విరమణ పొందిన రోజున నాటిన మొక్క, దీనిని నేను సంరక్షిస్తాను అని ప్రతిజ్ఞ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వారితో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా రిజిస్ట్రర్ భార్గవ్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, హౌసింగ్ పీడీ శైలజ, డిసిఓ అరుణకుమారి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, వివిధ శాఖల అధికారులు, పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 2వ తేదీన గుత్తి కోటలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం,(కదిలించే వార్త) మే 31: జూన్ 2వ తేదీన గుత్తి కోటలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికాలను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి యోగాంధ్రపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయుష్ నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2వ తేదీన ఉదయం గుత్తి కోటలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి చెక్ లిస్ట్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, తహసీల్దారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి 1000 మంది తక్కువ కాకుండా పాల్గొనేలా చూడాలని, డిజైన్ ల మేరకు యోగా టీషర్టును తయారు చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలను నాణ్యతగా చేపట్టాలన్నారు. ట్రైనర్స్ నుంచి సిటిజన్ మ్యాపింగ్ గురించి తెలియజేయాలన్నారు. జిల్లా స్థాయిలో మాస్టర్ ట్రైనర్స్ కి సంబంధించి వాట్సప్ గ్రూపు తయారు చేయాలని, అందులో వారు ఏమేం చేస్తున్నారు అనేది తెలియజేయాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21వ తేదీన చేపడుతున్న కార్యక్రమాలను ప్రభుత్వ కార్యాలయాల్లో, సచివాలయాలు, అన్ని మంచి స్థలం ఉన్న చోట నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని, ఇందుకు సంబంధించి వెన్యూలను చూడాలని డీఈవో, సమగ్ర శిక్ష ఏపిసిలను ఆదేశించారు. జూన్ 14వ తేదీన నిర్వహించే కార్యక్రమాన్ని డ్రోన్ విజువల్స్ ద్వారా కవర్ చేయాలన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ మరిన్ని పెంచాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ మండల స్థాయిలో యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి నిర్వహించే పోటీలకు 15 కేటగిరీలు ఉన్నాయని, అన్ని కేటగిరీల్లోనూ పోటీలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయుష్ నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 2వ తేదీన గుత్తిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

గుత్తి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం,(కదిలించే వార్త) మే 31: జూన్ 2వ తేదీన సోమవారం గుత్తిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని గుత్తి పట్టణంలోని పత్తికొండ రోడ్డులో ఉన్న వసుధ ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. గుత్తి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతపురం కలెక్టరేట్ లో గ్రీవెన్స్ స్వీకరణ ఉండదు, ప్రజలు గమనించగలరు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.

